

# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

02 అక్టోబర్,2024 బుధవారం పేజీలు:9

www.epaper.navabhoomi.in


# ఊరెళ్తున్నారా.. జరభద్రం..

## సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్



**సంగారెడ్డి బ్యూరో నవ భూమి :**దసరా పండగకు ఊరెళు న్నారా.. జరభద్రం.. సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ హెచ్చరికలు దసరా పండుగ పురస్కరించుకొని స్కూల్స్, కళాశాలలకు సెలవులు రావడంతో చాలా వరకు తమ సొంత గ్రామాలకు కాని, ఇతరప్రాంతాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారని, ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపిఎస్. గారు సూచించారు. దసరా పండుగ వేల దొంగతనాల నియంత్రణకు జిల్లా ప్రజలకు ఎస్పీ గారు పలు సూచనలు చేశారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి.ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. ఊళ్ళకు వెళ్లే వారు ఇంటి లోపల, ఇంటి బయట ఒక లైటు వేసి ఉంచాలి.విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలి.ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది.సిసి కెమెరాలను ఇంటర్నెట్ కు అనుసంధానం చేసి మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుంది. ఇండ్లలో నుండి బయటకు వచ్చే ముందు గ్యాస్ లివర్ తప్పని సరిగా ఆఫ్ చేయడం, షార్ట్ సర్క్యూట్ కాకుండా జాగ్రతలు పాటించాలి. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. తమ ప్రాంతం పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారి ఫోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్ లు ప్రజలు తమ సెల్ ఫోన్ లలో ఉంచుకోవాలి.అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ కు గాని సంబందిత పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలి.ప్రయాణాలలో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, జాగ్రతగా వాహనాలను నడుపుతూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకొని, సంతోషకర వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని జిల్లా ఎస్పి సూచించారు.

## పెద్దల పండుగకు

# 'గాంధీ' గండం

- ఇటు అక్టోబర్ 2 గాంధీ జయంతి
- అటు మహాలయ అమావాస్య..

**సంగారెడ్డి బ్యూరో నవ భూమి :** అక్టోబర్ 2 గాంధీ జయంతి, ఇక మహాలయ అమావాస్యను పెద్దల పండుగగా భావిస్తారు. ఈ పక్షం రోజులు స్వర్గస్తులైనవారికి తర్పణం చేయడం ద్వారా వారి ఆత్మలు శాంతస్తాయని భావిస్తారు.అందుకే తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా పిత్రు పక్షాలకు ప్రాధాన్యత ఉంది. అయితే ఈసారి పెత్తర అమామాస్య(మహాలయ అమావాస్య) అక్టోబర్ 2వ తేదీన వచ్చింది. ఇదే రోజు గాంధీ జయంతి. పెద్దల పండుగ అంటేనే శక్తికొద్దీ మాంసాహారం, మద్యం ఉంటాయి. స్వర్గస్తులైనవారికి అవి రెండూ నైవేద్యంగా సమర్పిస్తారు. ఆతర్వాత ఇచ్చిన వారు పుచ్చుకుంటారు. ఈసారి గాంధీ జయంతి రోజు రావడంతో చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. గాంధీ జయంతి రోజు ప్రభుత్వం మద్యం, మాంసం దుకాణాలు తెరవడానికి అనుమతి లేదు. దీంతో ఇప్పుడు పెద్దలకు మద్యం, మాంసం ఎలా అని ఆందోళన చెందుతున్నారు.అనుమతికి డిమాండ్..గాంధీ జయంతి రోజు మహాలయ అమావాస్య వస్తున్నందున ఈసారి మాంసం విక్రయాలకు అనమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పలువురు కోరుతున్నారు. పౌల్ట్రీ ట్రేడర్స్ అసోసియేషన్ మాంసం విక్రయానికి అనుమతి ఇవ్వాలని ప్రభుత్వానికి విన్నవించింది. అయితే ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. అనాదిగా వస్తున్న సంప్రదాయాన్ని భంగంపర్చడం సరికాదని పలువరు పేర్కొంటున్నారు. కొందరు మంగళవారం నిర్వహించుకోవాలని భావిస్తున్నారు. కొందరు గురువారం పాటించాలని భావిస్తున్నారు.బుధవారమే చేయాలంటున్న పండితులు..ఇదిలా ఉంటే.. మహాలయ అమావాస్యను బుధవారం రోజే పాటించాలని పండితులు సూచిస్తున్నారు. ఈరోజు పాటిస్తేనే స్వర్గస్తులైనవారి ఆత్మలు శాంతిస్తాయని పేర్కొంటున్నారు. ముందురోజు, లేదా తర్వాతి రోజు పాటించడం వలన ఎలాంటి ఫలితం ఉండదని పేర్కొంటున్నారు. దీంతో కొందరు బ్లాక్ దందాకు తెర తీస్తున్నారు. మద్యం అమ్మకాలు రహస్యంగా సాగించేందకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇక మాంసం కూడా షాపుల్లో కాకుండా ఇళ్లలో విక్రయించేందుకు చికెన్, మటన్ సెంటర్ల నిర్వాహకులు ప్రయత్నిస్తున్నారు. మహాలయ అమావాస్య నేపథ్యంలో అధికారులు యూడా చూసీ చూడనట్లు ఉండాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.



## 20న ఐఎఫ్టీయు విలీన సభను

# జయప్రదం చేయండి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవ భూమి :** భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) గత 40 సంవత్సరాలుగా కార్మిక వర్గ హక్కుల కోసం పోరాడుతున్న అక్టోబర్ 20వ తారీకున ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) లో విలీనం కానుందని ఐఎఫ్టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొత్తపెల్లి రవి, బిళ్ళ కంటి సూర్యులులి అన్నారు. జిల్లా కేంద్రమైన మహబూబాబాద్ లో నేడు అక్టోబర్ 20న హైదరాబాదులో జరుగు విలీన సభ పోస్టర్స్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రంగాల కార్మికుల మద్దతుతో సుమారు లక్ష వరకు సభ్యత్వం కలిగి ఉన్న ఐఎఫ్టియు దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాలలో సంఘటీత, అసంఘటీత కార్మిక వర్గ హక్కుల కోసం చాలా చురుకుగా పనిచేస్తున్న టియుసిఐ లో విలీనం కార్మిక వర్గ పోరాటాలకు నూతన ఉత్తేజాన్ని ఇస్తుందని అన్నారు.

నేడు కేంద్రంలో మోడీ సర్కార్ అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు దేశంలోని కోట్లాదిమంది శ్రమజీవులను సామాన్య మధ్యతరగతి ప్రజానీకాన్ని చాలా ఇబ్బందులకు గురి చేస్తుందని వారు అన్నారు. కార్మిక వర్గానికి 8 గంటల పని 12 గంటలకు పెరుగుతుందని,మహిళా కార్మికులు రాత్రి వేళల్లో కచ్చితంగా పనిచేయాలనే నిబంధన అమలవుతుందని,వందలాది మంది కార్మికులు ఉంటేనే యూనియన్ ఏర్పాటు చేసుకోవాలని ఆ లేబర్ కొడ్స్ లో ఉన్నదని అన్నారు.కార్మిక హక్కులు పూర్తిగా రద్దయి కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలను మాత్రమే పరిరక్షించే విధంగా రూపొందించారని అన్నారు. నూతన న్యాయ చట్టాలు సైతం కార్మిక హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయని తెలిపారు. సంఘం పెట్టుకునే హక్కు,వేతనాలు పెంచమని అడిగే హక్కు, సమ్మె చేసే హక్కును కోల్పోతున్న కార్మిక వర్గం ఐక్యంగా పోరాడుతూ భారత రాజ్యాంగం ఇచ్చిన అనేక హక్కులను కాపాడుకోవాలని అన్నారు.

జీవించే హక్కును కాలరాస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలతో పాటు దూసుకొస్తున్న పాసిస్ట్ ప్రమాదాన్ని ఎదుర్కోవటానికి శ్రమజీవులు ముఖ్యంగా కార్మిక వర్గం సంఘటిత పడాలని, సంగ్ పరివారశక్తుల కుట్రను ఓడించాలని అన్నారు. దేశ ప్రయోజనాల కోసం కార్మిక వర్గ హక్కుల కోసం విలీనం అవుతున్న %బఎఱ% సంఘాన్ని బలోపేతం చేయడానికి కార్మిక వర్గం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో లియూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య తోపాటు పైన్ల యాకయ్య, రాజు,రామదాసు, పవన్, శివ,నరేష్,కళ్యాణ్,అశోక్,అంజి సతీష్, నగేష్లి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు....

# ఆటల పోటీల్లో ఢిల్లీ వరల్డ్ విద్యార్థులు అదుర్స్



## వెదురుగట్ట పాఠశాలలో ముందస్తు బతుకమ్మ



**చొప్పదండ్, అక్టోబర్1(నవ భూమి) :** వెదురుగట్ట గ్రామంలో ముందస్తు బతుకమ్మ సంబరాలను మంగళవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు . ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సంస్కృతిక కార్యక్రమంలో ముందుండాలని అన్నారు. ప్రకృతి ని ఆరాధించే గొప్ప సంస్కృతి మనదని విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినిలు రంగురంగుల ముగ్గులు వేసి అందంగా తీర్చి దిద్ది బతుకమ్మలను పెట్టి ఆడిపాడారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి ఉపాధ్యాయులు లక్ష్మణ చారి ,ఎల్లయ్య .కల్పనదేవి ,మధుసూదన్ ,వెంకటస్వామి ,శ్రీనివాస్ ,అనిత ,మహేష్ ,బాగ్యలక్మి , అంగన్ వాడి టీచర్ రమాదేవి పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో మందస్తు బతుకమ్మ వేడుకలు



**చొప్పదండ్,అక్టోబర్1(నవ భూమి) :** పట్టణంలోని శ్రీక్రిష్ణవేణి ఉన్నత పాఠశాల లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రకరకాల పువ్వులతో బతుకమ్మ - ను తయారు చేసి ఆట పాటలతో సందడి చేశారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీ పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ యొక్క ప్రాముఖ్యతను సంస్కృతి సంప్రదాయల గురించి విధ్యార్థులకు తెలియజేశారు. కరస్పాండెంట్ పద్మాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయలు సాంబరాజ్, మేడి శంభయ్య గౌడ్ పాల్గొన్నారు.

## ముందస్తు బతుకమ్మ సంబరాలు

**చొప్పదండ్,అక్టోబర్1(నవ భూమి) :** మండలంలోని రెవెల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సిరిపురం ఆనందం ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు,యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవ ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందన్నారు.సమృద్ధి వర్షాలతో చెరువులు, కుంటలు నిండి,వాగులు వంకలు ప్రవహిస్తూ,పుడమి తల్లి పచ్చని శోభను సంతరించుకుని పంటలు చేతికొచ్చే సమయంలో ప్రకృతిలో సహజంగా లభించే తీరొక్క పూలను అందంగా పేర్చి,బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అని ఆడుతూ పాడుతూ ఆడపడుచులు పరవశించిపోతారన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పూలను పేర్చి ఆడే సాంప్రదాయం తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమన్నారు. విద్యార్థులను బతుకమ్మ ఆడించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాల పరిచయంతో పాటు వాటిని భవిష్యత్ తరాలకు చేరవేయచ్చన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతులను

# రాజు చేయడమే లక్ష్యంగా పనిచేస్తుంది

- జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌండ్ల సత్యనారాయణ గౌడ్








**వికారాబాద్ అక్టోబర్ 01 నవ భూమి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి రైతన్నలను రాజులుగా చేయాలని తపనతో పనిచేస్తున్నారని దసరా నాటికి రైతుల ఖాతాల్లో ఎక్కడాకు 15000 మొదట దఫా 7500 చెల్లించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌండ్ల సత్యనారాయణ గౌడ్ దుర్గం చెరువు గ్రామ కమిటీ అధ్యక్షులు ఎం రమేష్ పటేల్ లు పేర్కొన్నారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల ను పకడ్బందీగా అమలు పరుస్తూ అభివృద్ధి పథంలో పైనిస్తుందన్నారు రైతులకు ఇప్పటికే రెండు లక్షల రూపాయల రుణమాఫీ 500 కి వంట గ్యాస్ ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రాజు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పది లక్షల మేర కార్పొరేట్ వైద్యం సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది అన్నారు రేషన్ కార్డు లేకున్నా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలు ఐదు లక్షల రూపాయలతో నిర్మించి ఇస్తామని త్వరలో ఇళ్ల నిర్మాణం కూడా ప్రారంభిస్తామని ఆయన అన్నారు ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు మానుకొని పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సలహాలు సూచనలు ఇచ్చి సహకరించాలని ఆయన సూచించారు రైతు భరోసా నిధులు దసరా లోపు రైతుల అకౌంట్లో నేరుగా పడతాయని దళారుల వ్యవస్థ లేకుండా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఒకటే అన్నారు స్థానిక శాసనసభ్యులు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నేచుత్వంలో వికారాబాద్ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు

# ఆటల పోటీల్లో ఢిల్లీ వరల్డ్ విద్యార్థులు అదుర్స్

- రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో సత్తా చాటిన షాద్ నగర్ ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యార్థులు..
- అభినందించిన పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ సాగర్, విద్యార్థుల తల్లిదండ్రులు

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచి తమ సత్తాను చాటారని పాఠశాల ప్రిన్సిపాల్ సాగర్ మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోన్ స్థాయి టోర్నమెంట్లో రంగారెడ్డి జిల్లా తరఫున పరుగు పందెం పోటీలలో అండర్ 17-100 మీటర్స్ లో తొమ్మిదవ తరగతికి చెందిన దేవి ప్రియ మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. అలాగే అండర్ 17- ఖో, ఖో లో 8వ తరగతికి చెందిన శ్రావ్య మొదటి స్థానంలో గెలుపొందని, అండర్ 14 ఖో,ఖో బాలుర విభాగంలో లక్ష్మీకాంత్ మొదటి స్థానంలో, అండర్ 14 ఖో,ఖో బాలికల విభాగంలో ఏడవ తరగతికి చెందిన తన్వి మొదటి స్థానంలో గెలుపొందారని వివరించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన లక్ష్మీకాంత్, దేవి ప్రియ, తన్వి విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు కూడా ఎంపిక కావడం నిజంగా అభినందనీయమని కొనియాడారు. ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యారంగంలో మాత్రమే కాకుండా వివిధ రకముల సంస్కృతిక కార్యకలాపాలలో కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తుందని, ఇందుకు ఉదాహరణనే విద్యార్థులకు కనబరిచిన ప్రతిభ అని వివరించారు.




విద్యార్థులను ప్రోత్సహించడంతో కేవలం పాఠశాలకు పేరు తేవడం కాకుండా జిల్లా స్థాయిలో కూడా విద్యార్థులు పేరు తెచ్చుకున్నందుకు పాఠశాల చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపల్ సాగర్, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతేకంగా అభినందించారు.

# సింగరేణిలో కార్మికుల సమస్యలపై ఒత్తిడి తెస్తాం-సీఐటీయూ

**మందమర్రి అక్టోబర్ 01 నవభూమి:** :సింగరేణిలో కార్మికుల సమస్యల పై ప్రతిపక్షంగా ఒత్తిడిని తెస్తామని సీఐటీయూ యూనియన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మొండే శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కెకె-5 గని ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. గెలిచిన గుర్తింపు సంఘం మేనిఫెస్టోలో పెట్టిన అంశాలన్నీ రెండు సంవత్సరాల కాల పరిమితిలో అమలు చేయించేలా ఒత్తిడి తెస్తూ ప్రతిపక్షంగా మా బాధ్యత నెరవేరుస్తామని అన్నారు. లాభాల వాటా విషయంలో కార్మికుల మన్ననలు పొందలేకపోయారని అన్నారు. గుర్తింపు సంఘం ఇప్పటికైనా స్ట్రక్చర్ సమావేశాల కొరకు యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి మొదటి సమావేశంలోనే అలవెన్స్ లపై ఐటి మాఫీ, సొంతింటి కల, మారు పేర్లు వంటి అంశాలను మొదటగా పరిష్కరించి మెప్పు పొందాలని డిమాండ్ చేశారు.పలు కార్మిక సమస్యలు గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉంటున్నందున వాటిపై దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు. ఏరియాలో సైతం డిస్పెన్సరీ, ఆసుపత్రులలో వైద్యులు సరిగా ఉండడం లేదని రానున్న చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని కార్మికులకు రావాల్సిన గరం కోట్లు ఈసారి నాణ్యమైన బాట బూట్లు ఇప్పించాలని అన్నారు. అలాగే సభ్యత్వం నమోదు కార్యక్రమంలో కార్మికులు పాల్గొని పోరాడే కార్మిక సంఘాలకు తోడు నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వెంకటస్వామి, అల్లి రాజేందర్, పిట్ సెక్రటరీ సంకె వెంకటేష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ చీకటి వంశీ, దొండ నవీన్, ఆదర్శ్,చైతన్య రెడ్డి, రాంబాబు, సీనియర్ నాయకులు అలవల సంజీవ్, కార్మికులు పాల్గొన్నారు.



## వీణాదరిలో బతుకమ్మ



**చొప్పదండ్,అక్టోబర్1(నవ భూమి) :**చొప్పదండి మండల కేంద్రంలోని వీణాదరి ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా, అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, రాజమౌళి, చంద్రశేఖర్, మహేందర్, మధుసూదన్, వనజ, సత్యనారాయణ రెడ్డి, సరిత, దివ్య, కవిత, దీపిక, సాహితీ, అనూష, తేజ, సువర్ణ, లక్ష్మీ మాల, సౌమ్య పాల్గొన్నారు.

## హెచ్ఎంఎస్ పోరాటంతోనే దీపావళి బోనస్

### ఉపాధ్యక్షులు జె శ్రీనివాస్



**మందమర్రి అక్టోబర్ 01 నవభూమి :** హెచ్ఎంఎస్ యూనియన్ అధ్యక్షులు రియాజ్ అహ్మద్ పోరాటంతోనే దీపావళి బోనస్ కు యాజమాన్యం దిగవచ్చిందని ఆ యూనియన్ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు జె శ్రీనివాస్ అన్నారు.మంగళవారం పట్టణంలోని స్థానిక హెచ్ఎంఎస్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.రియాజ్ అహ్మద్ సారథ్యం లోనే జూన్ లో లాభాలవాటా ఇవ్వాలని డిమాండ్ చేసిందని తెలిపారు.సెప్టెంబరు 29న దీపావళి బోనస్ నిర్ణయించే కమిటీలో ఐఎన్ టియుసికి స్థానం లేదని అన్నారు.పాల్గొన్న నాలుగు జాతీయ సంఘాలలో రెండింటికి ఎఐటియుసి,సీఐటీయూలకు తెలంగాణ నుండి సింగరేణి నుండి ప్రాతినిధ్యం లేదని అన్నారు.దీపావళి బోనస్ నిర్ణయాత్మక ప్రక్రియలో సింగరేణి సంస్థ నుండి , తెలంగాణ రాష్ట్రం నుండి జాతీయ సంఘాల నుండి పాల్గొన్నది హెచ్ఎంఎస్ మాత్రమేనని తెలిపారు.బిఎంఎస్ యాజమాన్యంకు వ్యతిరేకంగా మాట్లాడేపరిస్థితిలేదని,కేంద్ర ప్రభుత్వ యూనియన్ కాబట్టి ఒత్తిడి చేయలేదన్నారు. కోల్ ఇండియాలో సింగరేణి నుండి.జాతీయ యూనియన్ తరుపున కొట్లాడి 29 రాత్రి పదింటివరకూవాధించి గతసంవత్సరం ఇచ్చిన 85,500/- నుండి ఈ సంవత్సరం 93,750/- వరకూ 8,250 పెరగడానికి హెచ్ఎంఎస్ యూనియన్ కృషితో ఫలించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెల్దిసుధర్శన్,చొప్పరిరామస్వామి , సంతోష్ , అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగకు ప్రాధాన్యం

**చొప్పదండ్,అక్టోబర్1(నవ భూమి) :**చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ లింగారావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ తెలంగాణ ప్రజల జీవన విధానానికి నిదర్శనమని, పూలు ప్రకృతికి ప్రతీక అని అన్నారు. చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం

- కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక
- మండలంలో పలు గ్రామాలలో డ్రై డే కార్యక్రమాలు
- బయ్యారం గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం
- రక్తదానంపై ప్రజలకు అవగాహన సదస్సు









**కాటారం,అక్టోబర్ 1 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గ్రామాలలో మంగళవారం రోజున డ్రై డే సందర్భంగా కాటారం వైద్యాధికారిని డాక్టర్ ఎం. మౌనిక ఆదేశాల ప్రకారం డ్రైడే,నేషనల్ బ్లడ్ డొనేషన్ వాలంటరీ డే రక్త దానము గురించి అపోహలు,రక్తదానం విలువల గురించి అవగాహన కల్పించారు.అన్ని దానాల్లోకెల్లా రక్త దానము మహా మిన్న,కావున ప్రజలు రక్తదానం మీద అపోహలు వీడి రక్తదానం చేయడం వలన ఇంకొకరికి ప్రాణదానం చేయడమే అని ప్రజలకు అవగాహన కల్పించారు.రక్తదానం చేయడం వలన రక్తము అయిపోదని,తిరిగి మరలా కొత్త రక్తము రిఫ్రెష్ అయి మళ్ళీ వస్తుంధని,రక్తదానం చేయడం వల్ల ఎలాంటి హాని జరగదు అని వైద్యాధికారి డాక్టర్ మౌనిక తెలియ జేశారు.బయ్యారం గ్రామంలో మంగళవారం రోజున ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.రక్తదానం గురించి ప్రజలకు గ్రామంలో అవగాహన కల్పించారు.డ్రైడే నిర్వహించి ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.డెంగ్యూ టైఫాయిడ్, మలేరియా,కలరా లాంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే సాధ్యమవుతుంధని తెలియజేసారు. కావున ఇంటి చుట్టూ పరిసరాలు ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచు కోవాలని,ఇంటి చుట్టూ నీటి గుంటలు లేకుండా చూసుకోవాలని,నీటి గుంటలో మురికి నీరు నిల్వ ఉన్నట్లయితే దోమలు పుట్టి పెరుగు తాయని,కావున మురికి గుంటలను పూడ్చి వేయాలని అవగాహన కల్పించారు.ఇంట్లో కొబ్బరి బొండాలు,ప్లాస్టిక్ పాత టైర్లు లేకుండా చేసు కోవాలని, నీటి పాత్రులపై మూతలు ఉంచు కోవాలని,దోమ తెరలు వాడాలనీ,దోమలు కుట్టకుండా పుట్టకుండా చూసుకోవాలని సూచించారు.జ్వరము అని తెలియగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఉచిత రక్త పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జ్వరానికి సంబంధించిన అన్ని రక్త పరీక్షలు ఉచితంగా చేయబడతాయి.కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని తెలియ జేశారు.కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు రక్తదాన విలువ గురించి,అపోహల గురించి, అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ రక్తదాన కార్యక్రమంలో కాటారం వైద్యాధికారని డాక్టర్.మౌనిక ఏం ఎల్ ఏ చ్ పి డాక్టర్. తిరుపతి రెడ్డి,డాక్టర్ గీత,డాక్టర్ ప్రియాంక,ఆరోగ్య విస్తరణ అధికారి తిరుపతి రెడ్డి,హెల్త్ అసిస్టెంట్ టీ సమ్మయ్య,ఎఏన్ఎమ్ లు పి.లక్ష్మి,కె.రజిత ఆశ వర్కర్ సత్యమ్మ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు సరికావు

- ప్రతి పక్షాలపై అబండాలు మోపడం కాదు
- మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా హితవు

**నర్సాపూర్ నవభూమి :** పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ పార్టీని కాదని ప్రజలు అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని కొల్చారం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గౌరీ శంకర్ గుప్తా వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు పోతంశెట్టిపల్లి చౌరస్తా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో గౌరీ శంకర్ గుప్తా మాట్లాడుతూ సంగారెడ్డి మెదక్ రహదారిలో గుంతలు పడి నీళ్లు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నా చర్యలు అధికారులు తీసుకొక పోవడం ఏమిటని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి ప్రశ్నించిన తీరుపై కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడాని ముక్తకంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నామని గౌరీ శంకర్ గుప్తా స్పష్టం చేశారు. అభివృద్ధి పట్ల దృష్టి సారించండి తప్ప ప్రతిపక్షాలపై లేని పని అబండాలు మోపి కాలం వెళ్లదీయడం సరికాదని కాంగ్రెస్ పార్టీకి హితవు పలికారు. ఎన్నికల హామీలు ఇచ్చినటువంటి మహిళా జ్యోతి పథకం ద్వారా ప్రతి ఇంటి మహిళకు 2500 రూ, రైతుబంధు, రుణమాఫీ వంటివి వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రిగా మహిళా శిశు



సంక్షేమ శాఖ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సునీత రెడ్డి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సైతం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, ఏడుపాయల మాజీ డైరెక్టర్ కొమ్ముల యాద గౌడ్, మాజీ సర్పంచ్ లు రాజా గౌడ్,యాదగిరి, నాయకులు ముత్యం గారి సంతోష్,కాశినాథ్,సోమా నర్సింలు తదితరులు ఉన్నారు.

## గీర్వాణి పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**చొప్పదండ్,అక్టోబర్1(నవ భూమి) :**చొప్పదండి పట్టణంలోని గీర్వాణి పాఠశాలలో చైర్మన్ కొండ గంగయ్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల డైరెక్టర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత ,సిరి చందన ,కీర్తి ప్రియ, అక్షయ, హైమావతి, అరుణ, సంజన, అనూష పాల్గొన్నారు.

## ఎక్సలెంట్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**చొప్పదండ్,అక్టోబర్1(నవ భూమి) :**చొప్పదండి పట్టణంలోని ఎక్సెలెంట్ హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కే.దేవానంద్ మాట్లాడుతూ మన సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని అన్నారు. బతుకమ్మ పండుగ యొక్క ప్రాముఖ్యతను, సంస్కృతి సంప్రదాయల గురించి విధ్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు వృద్ధుల సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**(రామకృష్ణాపూర్ అక్టోబర్ 01 నవభూమి) :** ప్రభుత్వాలు వృద్ధుల సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షులు,న్యాయవాది రాజలింగు మోతె కోరారు.మంగళవారం ఆ సంఘం కార్యాలయంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్, విశ్రాంత కార్మికులు లక్కాకుల రాజయ్య,బాబురావులను ఘనంగా సత్కరించారు. అనంతరం రాజలింగు మోతె మాట్లాడుతూ కుటుంబ సంక్షేమానికి సర్వశక్తులు ధారపోసి తుది దశలో వృద్ధులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. కన్న బిడ్డలు వారిని సరిగ్గా పట్టించుకోవడంలేదని, కన్న బిడ్డలు, సమీప బంధువులు వృద్దులపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఆరుగురు వృద్ధుల్లో ఒకరు శారీరక, మానసిక,ఆర్థిక,లైంగిక వేధింపులకు గురి అవుతున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయని తెలిపారు.వృద్ధుల సంఖ్య పెరిగే కొద్దీ, ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుందని, దేశాభివృద్ధి సైతం కొంటుపడుతుందన్నారు.వృద్ధులకు సరైన వైద్య చికిత్సలు, కౌన్సిలింగ్ అందించడంపై పాలకులు దృష్టి సారించాలి.వృద్ధుల కోసం అమలు చేస్తున్న పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత కొమ్ము శ్రీనివాస్, సంఘం జిల్లా సభ్యులు మాడుగుల కుమార్, లవ కుమార్, వలస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




### ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ప్రయోగాత్మక

# సర్వేను పక్కాగా జరిపించాలి

- కలెక్టర్లతో మంత్రి పొంగులేటి, సీఎస్ శాంతికుమారి వీసీ ద్వారా సమీక్ష






**సంగారెడ్డ్ బ్యూరో నవ భూమి :**రాష్ట్రంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రయోగాత్మకంగా ఈ నెల 3 వ తేదీ నుండి పైలెట్ ప్రోగ్రామ్ కింద చేపట్టనున్న ప్రయోగాత్మక సర్వేను పక్కాగా జరిపించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే, నగరాలు, పట్టణ ప్రాంతాల విస్తరణకై ప్రతిపాదనలు, భూముల క్రమబద్దీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల సత్వర పరిష్కారం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు కోసం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి, సీ.ఎస్ శాంతికుమారి సమీక్ష జరిపారు.డిజిటల్ కార్డుల జారీకై ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు గ్రామాలలో ప్రయోగాత్మక సర్వే నిర్వహించాలన్నారు. అర్బన్ నియోజకవర్గాలైతే రెండు వార్డులు/డివిజన్లను ఎంపిక చేయాలని సూచించారు. ఇంటింటి పరిశీలన చేపట్టి, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించాలని, ఈ నెల 8 వ తేదీ నాటికి సర్వేను పూర్తి చేయాలని అన్నారు. 9 న స్క్రూటినీ జరిపి, 10 వ తేదీన సర్వేకు సంబంధించిన అన్ని అంశాలతో సమగ్ర నివేదిక పంపించాలని కలెక్టర్లకు మార్గనిర్దేశం చేశారు. ఏ ఒక్క కుటుంబం సైతం తప్పిపోకుండా సర్వేను పకడ్బందీగా జరిపించాలని, ఆర్డీఓ/ మునిసిపల్ కమిషనర్ స్థాయి అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించి క్షేత్రస్థాయిలో సర్వే తీరును నిశితంగా పరిశీలన చేయాలన్నారు.సర్వే సందర్భంగా ఫ్యామిలీ ఫోటోను సేకరించడం తప్పనిసరి కాదని, ఫోటో కోసం ఎవరిని కూడా ఒత్తిడి చేయరాదని స్పష్టం చేశారు.ప్రతి రోజు ఒక్కో బృందం 30 నుండి 40 కుటుంబాలకు సంబంధించిన సర్వేను పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుని, గడువు లోపు పైలెట్ సర్వేను పూర్తి చేయించాలని అన్నారు. ఆయా ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందేందుకు సామాన్య ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పేద, ధనిక అనే తేడా లేకుండా అందరికీ డిజిటల్ కార్డులను జారీ చేయనున్నందున ఇంటింటి పరిశీలనను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు.పైలెట్ సర్వే పూర్తయిన మీదట రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పైలెట్ సర్వే ప్రక్రియను తీరును పరిశీలించేందుకు ఒక్కో ఉమ్మడి జిల్లాకు ఒక స్పెషల్ ఆఫీసర్ చొప్పున రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లాలలో పర్యటిస్తారని అన్నారు.కాగా, భూముల క్రమబద్దీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి పొంగులేటి కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని, నిబంధనలకు లోబడి ఉన్న దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా చూడాలన్నారు. ఆయా ప్రాంతాలలో ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన రెండు పడక గదుల ఇళ్లను దసరా కానుకగా అర్హులైన వారికి కేటాయించేందుకు గాను లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు.లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన విధివిధానాలను ఒకటిరెండు రోజుల్లోనే పంపిస్తామని, ఆ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణ కోసం విరివిగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సన్నరకం, దొడ్డు రకం ధాన్యాలకు వేర్వేరుగా కేంద్రాలను నెలకొల్పాలని, ఈ నెల 15 వ తేదీ నాటికి ప్రతి మండలంలో కనీసం ఒక కొనుగోలు కేంద్రాన్ని తప్పనిసరి ప్రారంభించాలని, ధాన్యం దిగుబడులను అనుసరిస్తూ అన్ని ప్రాంతాలలో రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ వర్తింపజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.ప్రతి కేంద్రంలోనూ అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి సమస్యలు, ఇబ్బందులకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు.మంత్రి పొంగులేటి, సీ.ఎస్ శాంతికుమారి లతో కలిసి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు రాష్ట్ర సచివాలయం నుండి వీడియో సమీక్ష లో పాల్గొన్నారు. జిల్లా కేంద్రం నుండి అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డి పి ఓ సాయిబాబా, మునిసిపల్ కమీషనర్లు, ఆర్ డి ఓ లు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొనే పట్టభద్రులు

# ఓటర్ నమోదు చేసుకోవాలి

- ఐదు లక్షల ఓటర్ల నమోదు లక్ష్యం
- టిఎంసి మెంబర్ డాక్టర్ రాజ్ కుమార్



**కాటారం,అక్టోబర్ 1 నవభూమి ప్రతినిది ,**:త్వరలో జరగనున్న కరీంనగర్,ఆదిలాబాద్,మెదక్ నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పాల్గొనే పట్టభద్రులంతా ఓటరు నమోదు చేసు కోవాలని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ బండారి రాజ్ కుమార్ కోరారు.కాటారం మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.తాము ఇటీవల నూతనంగా తెలంగాణ గ్రాడ్యూవెట్స్ ఫోరమ్ ఏర్పాటు చేశామని ఇందులో భాగంగా నాలుగు జిల్లాలలో కలిపి 42 నియోజకవర్గాలలో 42 మంది కో ఆర్డినేటర్లను నియమించి ఓటరు నమోదుకు విస్తృత ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు.కరీంనగర్,అదిలాబాద్,నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలో ఐదు లక్షల ఓటర్ల నమోదే లక్ష్యంగా విస్తృతంగా పర్యటిస్తూ తీవ్ర కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. 2021 నవంబర్ వరకు గ్రాడ్యుయేట్స్ పట్టా పొందిన ప్రతి ఒక్కరు ఈ ఓటర్ నమోదుకు అర్హులని అన్నారు. ఇది ఆన్ లైన్,ఆఫ్ లైన్ రెండు పద్ధతుల ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసు కోవచ్చని అన్నారు.ఆఫ్ లైన్ పద్దతిలో ఓటు హక్కు నమోదు చేయాలనుకునే పట్టభద్రులు ఫారం 18 ద్వారా దరఖాస్తు ఫారం నింపి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని కోరారు.దీని కోసం డిగ్రీ సర్టిఫికెట్,ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాల తో పాటు ఫోటో,ఈ మెయిల్ ఐడి అందజేయాలని స్క్రూట్నీ తరువాత ఓటరు జాబితాలో రిజిస్టర్ అవుతుందని పేర్కొన్నారు.ఆన్ లైన్ పద్దతిలో చేసేవారు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు పంపాలని తెలిపారు.

## పాదయాత్ర చేసిన భక్తులకు సన్మానం



**చొప్పదండ్,అక్టోబర్1(నవ భూమి) :** చొప్పదండి శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయము నుండి భద్రాచలం శ్రీరామచంద్రమూర్తి దర్శనం వరకు పాదయాత్ర చేసిన భక్తులను సన్మానించారు. చొప్పదండికి చెందిన దండే రవీందర్, తొడుపునూరి రాములు ఇద్దరు కాలినడకన బయలుదేరి శ్రీరామచంద్రమూర్తి దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణం లో క్షేమంగా చొప్పదండి చేరుకున్నారు. వీరికి ఘన స్వాగతం పలికారు. మార్కండేయ దేవాలయంలో మార్కండేయ భజన మండలి, హనుమాన్ భజన మండలి, జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. చీకట్ల లచ్చయ్య, కోడూరి లక్ష్మీపతి ,అనుమండ్ల సుధాకర్ ,భోగ హరికృష్ణ, మచ్చ రమేష్ ,నరసయ్య, సంతోష్ ,బి చంద్రమౌళి, దండే రమాదేవి, భీమనాతిని విజయ, పెంచగల రమాదేవి ,జననీ దేవి పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు

### రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి సంప్రదాయ దుస్తులతో తరలివచ్చిన విద్యార్థులు







**కాటారం,అక్టోబర్ 1 నవభూమి ప్రతినిధి, :** కాటారం మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం రోజున ముందస్తుగా బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆదర్శ హై స్కూల్ లో మంగళవారం నిర్వహించిన ముందస్తు బతుకమ్మ సంబరాలు అలరించాయి.విద్యార్థినిలు రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి సంప్రదాయ దుస్తులలో తరలివచ్చి సంబరాల్లో పాల్గొన్నారు.తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెప్పే విధంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలు పలువురిని ఆకట్టుకున్నాయి.అనంతరం ఉత్తమ బతుకమ్మ లకు,సాంస్కృతిక కార్యక్రమాల విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషిత,విద్యార్థుల తల్లి దండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### లిటిల్ స్టార్ హై స్కూల్‌లో

# ఘనంగా బతుకమ్మ దసరా సంబరాలు

- బతుకమ్మ దసరా సంబరాల్లో విద్యార్థులు చక్కటి ప్రదర్శనలు చేస్తూ
- తన కల నైపుణ్యం వృత్యాలతో ఎంతో ఆకట్టుకున్నారు







ఈ సందర్భంగా ట్రస్మా నాయకులు పురేందర్ మాట్లాడుతూ మన



**వీపనగండ్ల అక్టోబర్ 2 నవ భూమి :** పానగల్ మండల పరిధిలోని తెల్ల రాళ్లపల్లి గ్రామంలో లిటిల్ స్టార్స్ హై స్కూల్లో గురువారం దసరా సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పానగల్ మండల విద్యాధికారి బి శ్రీనివాస్ ట్రస్మా జిల్లా నాయకులు పురేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి, గ్రౌండ్లో జమ్మి కొమ్మను నాటి దసరా సంబరాలను ప్రారంభించారు,ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభను ఉద్దేశించి శ్రీనివాస్ మాట్లాడుతూ,,, చెడుపై విజయం సాధించిన సందర్భంగా దసరా పండుగను రాష్ట్రమంతా జరుపుకుంటారని అన్నారు.విద్యార్థులుగా ఈ పండుగను వినూత్నంగా జరుపుకోవాలని ఈ సమాజంలో పాతుకుపోయిన మూఢనమ్మకాలు పారదోలి, సైన్సును అభివృద్ధి పరచాలని కోరారు.అదేవిధంగా ,అంటరానితనం అనే భూతాన్ని తరిమివేయాలని సర్వ మానవ సమానత్వాన్ని ఇంటింటా చాటాలని పిలుపునిచ్చారు.మంచి చదువులు చదివి భవిష్యత్తులో గొప్ప స్థానానికి చేరుకోవాలని విద్యార్థుల్ని ఆశీర్వదించారు.

సంస్కృతిలో భాగమైన కోలాటం, బొడ్డెమ్మ, భజనలాంటి ,కళారూపాలు కాపాడుకోవాల్సిన అవసరం ఉందనితెలిపారు.ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎం బాల్య నాయక్ మాట్లాడుతూ,,, చదువుతోపాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన బతుకమ్మ, కోలాటం కళారూపాలు అందరిని ఆకట్టుకున్నాయి. హై స్కూల్ విద్యార్థినిలు ప్రదర్శించిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. లిటిల్ స్టార్ హై స్కూల్ కరెస్పాండెంట్ కాకం ఆంజనేయులు స్కూల్ ప్రిన్సిపల్ శేఖర్ యాదవ్, మాట్లాడుతూ,, చుట్టుపక్కల ప్రాంతంలో పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాల పిల్లలకు విద్యకు దూరం కాకుండా ప్రతి విద్యార్థిని చదివే విధంగా చదివించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సాహం ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎం శివుడు, నాగరాజు, వెంకట స్వామి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన

# తెలంగాణ మహిళా కాంగ్రెస్

- రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్

**శంకర్‌పల్లి-అక్టోబర్ 01: నవభూమి విలేకరి :** రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ 30 వేల సభ్యత్వాలను పూర్తి చేసిందని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్ స్పష్టం చేశారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ సుమారు 30వేల పైచిలుకు సభ్యత్వాలు నమోదు చేయడం పట్ల ఆమె మండలాల మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లను అభినందించారు. జిల్లాలోని అన్ని మండలాలలో మహిళా కాంగ్రెస్ పటిష్టంగా ఉందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మహిళా నేతలంతా సమరోత్సహంతో ముందుకు సాగారని అభినందిం చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు నుంచి మహిళా కాంగ్రెస్ చురుకైన పాత్ర పోషిస్తుందన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎన్నో పోరాటాలు నిర్వహించామని ఆమె చెప్పారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. పార్టీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ కర్గే, ప్రధాన కార్యదర్శి కేసి. వేణుగోపాల్, మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా, రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు జిల్లాలో మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రశంసించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, దీనికి నిదర్శనమే సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలని తెలిపారు. సభ్యత్వ నమోదుకు సహకరించిన రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు జయమ్మకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు జ్యోతి బీమ్ భరత్ కృతజ్ఞతలు తెలిపారు.



# ఉద్యోగాలను పర్మినెంట్ చేయండి

**పెద్దపల్లి-నవభూమి :** తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, తమకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కాంట్రాక్టు కార్మికులు డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్ గేట్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల సలహా మండలిని వెంటనే ఏర్పాటు చేసి, అందులో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలన్నారుకార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని,

# మూసి, హైడ్రా బాధితుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వివక్షత..

## బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు లావుడియా రాములు నాయక్



**జడ్చర్ల నవభూమి ప్రతినిధి :** హైదరాబాద్ హైదర్ షాకోట్ లో మూసి, హైడ్రా బాధితుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వివక్షపూరితంగా వ్యవహరిస్తుందని, పెద్దలను వదిలి పేదల ఇండ్లను కూల్చుతున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు లావుడియా రాములు నాయక్ ఆరోపించారు. ప్రజలకు రేవంత్ ప్రభుత్వం చుక్కలు చూపిస్తోందని మండిపడ్డారు. మీకో న్యాయం.. పేద ప్రజలకు ఒక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చి అటకెక్కించారని విమర్శించారు. తెలంగాణలో హైడ్రా పేరిట డ్రామా సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ నేతలు ఇప్పటికి ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. బీసీ , ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలను ఓట్లకోసం నమ్మించి దగా చేస్తున్నారని రాములు నాయక్ మండిపడ్డారు. కౌలు రైతులకు రూ. 15 వేలు భరోసా అన్నారని నెరవేర్చలేదని రైతు బంధు పేరిట అన్ని బంధు పెట్టారన్నారని, గృహ నిర్మాణానికి రూ. 5 లక్షలు అన్నారని కానీ అమలు చేయలేదన్నారు. కొత్త కొత్త డ్రామాలు తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో మోసపోయిన ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ అంటే , కుటుంబం, బంధుప్రీతి, మైనార్టీ బుజ్జగింపులు, కులాల మతాల మధ్య చిచ్చుపెట్టే వాటికి కాంగ్రెస్ గుర్తింపు ఇస్తుందని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ నేతలు 6 గ్యారంటీలు అన్నారని... ఒక్కటి నెరవేర్చలేదని మండిపడ్డారు.

# మూసీని ప్యూరిఫైర్ రివర్‌గా మార్చాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం...

## కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్కే రమేష్ నాయక్



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** మూసీని ప్యూరిఫైర్ రివర్‌గా మార్చాలని ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందని, అనవసరంగా ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్కే రమేష్ నాయక్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మానవత్వం లేదని విమర్శించారు. పది సంవత్సరాలు పాలించి లక్షల కోట్లు దోచుకున్నారని, మూసీలో పారేది విషపు నీళ్లని వాటిని శుద్ధి చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని కొనియాడారు. గుడిసె వేసుకుని నివాసం ఉంటున్న వాళ్లు మూసీ పక్కన ఉండడం వల్ల ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. మూసీ ప్రక్షాళన చేస్తే కేవలం హైదరాబాద్ వాసులతో పాటు నగరం మొత్తం సుందరంగా తయారవుతుందని అన్నారు. వర్షం పడితే రాజ్‌భవన్ ముందు కార్లు మునిగిపోతున్నాయని, మూసీ దగ్గర ఉంటే రోగాలు వస్తాయి అని అన్నారు. ఇల్లు పోయినా వాళ్ళకి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని, ప్రభుత్వం ఉపాధి కల్పించాలని కృత నిర్చయంతో ఉందని రమేష్ నాయక్ తెలిపారు.

# నవోదయలో 9, 11 తరగతుల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**చొప్పదండ్ అక్టోబర్ 1 (నవ భూమి) :** చొప్పదండి పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో 9 ,11 తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ పి. మంగతాయారు తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 8వ,10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని, 2025- 2026 విద్యా సంవత్సరానికి గాను ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష వచ్చే ఫిబ్రవరి 8వ తేదీన ఉంటుందని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని చివరి తేదీ అక్టోబర్ 30 అని పేర్కొన్నారు.

# వరి బోనస్.. బోగస్

**జగిత్యాల-నవభూమి :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలంగాణ రాష్ట్రానికే అన్నం గిన్నెగా పేరుగాంచిన విషయం తెలిసిందే. వరి అత్యధికంగా పండించేది ఇక్కడే. దాదాపు పది లక్షల ఎకరాల్లో ఇక్కడ వరి సాగవుతున్నది.

# దసరా సెలవుల దృష్ట్యా ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలి

## మందమర్రి సిఐ శిశిధర్ రెడ్డి



**(రామకృష్ణాపూర్ అక్టోబర్ 01 నవభూమి)** : దసరా సెలవుల దృష్ట్యా ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని మందమర్రి సిఐ శిశిధర్ రెడ్డిఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఊళ్లకు వెళ్ళేవారు ఇంటిని గమనించమని ఇరుగు/పొరుగు నమ్మకస్తులైన వారికి చెప్పి వెళ్లాలని సూచించారు.విలువైన వస్తువుల సమాచారాన్ని,వ్యక్తిగత ఆర్థిక విషయాలనులకు చెప్పకూడదు.తాళం చెవి ఇంటి పరిసర ప్రాంతాలలో పెట్టకూడదని తెలిపారు.ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఉళ్ళకు వెళ్లేవారు విలువైన వస్తువులు వెంట తీసుకెళ్లాలని తెలిపారు.కాలనిలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే 100 కు ఫోన్ చేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ పోలీస్ సిబ్బంది యొక్క నెంబర్ దగ్గర పెట్టుకోవాలని, ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభమని అన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ కుమార్ స్వాతిల చిన్న కూతురు పుట్టినరోజు వేడుకలకు హాజరైన వికారాబాద్ సిఐ నాగరాజు



**వికారాబాద్ అక్టోబర్01 నవ భూమి జిల్లా ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా సీనియర్ జర్నలిస్ట్ కుమార్ స్వాతిల చిన్న కూతురు మొదటి పుట్టినరోజు వేడుకలు వికారాబాద్ పట్టణంలోని తేజా కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వికారాబాద్ సిఐ నాగరాజు పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ అజయ్ కుమార్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్ కోశాధికారి రాఘవేందర్ చుక్కయ్య ప్రశాంత్ కుమార్ నర్సింగ్ రావు అశోక్ ప్రమోద్ రాజు లాలయ్య ముదిరాజ్ రాజు అమర్ నరేందర్ అంజయ్య ఎండి ఇనాయత్ అలీ నాగిరెడ్డి అరుణ్ రెడ్డి మాణిక్యం ఆనంద్ సంజీవ్ ఆంజనేయులు రవీందర్ ఆనంద్ వివిధ పార్టీల నాయకులు వికారాబాద్ ప్రాంత జర్నలిస్టు మిత్రులు తదితరులు పాల్గొన్నారు

# నేడు మంథని నియోజక వర్గంలో ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు పర్యటన



**కాటారం,అక్టోబర్ 1 నవభూమి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కాటారం,మహాదేవపూర్,మంథని మండలాల్లో బుధవారం పర్యటించ నున్నారు.బుధవారం ఉదయం 8 గంటలకు మహాదేవపూర్ లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రభుత్వ వైద్యశాల ముందు ప్రారంభోత్సవం చేస్తారు.అలాగే ఉదయం తొమ్మిది గంటలకు కాటారం మండల కేంద్రంలోని కాటారం భూపాలపల్లి హైవేపై ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభోత్సవం చేస్తారు.ఉదయం 10 గంటలకు గారెపల్లిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని గాంధీ జయంతి సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరణ చేస్తారు.అలాగే మధ్యాహ్నం ఒంటి గంటకు మంథనిలో శివకిరణ్ గార్డెన్స్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో 4 మండలాల అంగన్వాడీ లకు సంబంధించిన పోషన్ మహా అభిమాన్ కార్యక్రమంతో పాటు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు





**కౌడ్‌పల్లి( నవ భూమి) :**మండలంలోని సెంట్ డాన్ బాస్కో స్కూల్లో మంగళవారం రోజున బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల మహిళ ఉపాధ్యాయులు వివిధ రకాల రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యం చేస్తూ పాఠశాలకు సెలవులు ప్రకటించడంతో చివరి రోజు కావడంతో రంగురంగుల బట్టలతో రంగురంగు పూలతో బతుకమ్మలు పేలుస్తూ పాఠశాలలో అందరూ కలిసి బతుకమ్మ పాటలతో సంబరాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తోపాటు విద్యార్థినిలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య





**శంకర్‌పల్లి అక్టోబర్ 01 నవభూమి విలేకరి :** గ్రామాల్లో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా ఇంటింటికి త్రాగునీరు అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అధికారులను ఆదేశించారు మంగళవారం శంకర్ పల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోనీ మిషన్ భగీరథ గ్రామ మంచినీటి సిబ్బందికి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ శిక్షణ శిబిరాన్ని ఉపయోగించుకొని,ప్రశంస పత్రం అందుకున్న మంచినీటి సిబ్బందినీ అభినందించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటయ్య గౌడ్ డి ఈ హారిక పాత ప్రవీణ్ కుమార్ చంద్రమౌళి వివిధ గ్రామాల్లో రాగునీటి సరఫరా చేసి అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వాటర్ ట్యాంకర్‌తో నీటి కొరత తీర్చిన పోలా నవీన్ కుమార్



**కౌడ్‌పల్లి (నవ భూమి) :** మండల కేంద్రంలో గత నాలుగు రోజుల నుండి నీటి సమస్య తలెత్తడంతో కౌడిపల్లి యువసేన సభ్యుడు పోలా నవీన్ కుమార్ కౌడిపల్లి గ్రామంలో ఇంటింటికి వాటర్ ట్యాంకర్ తో నీటిని సప్లై చేస్తూ ప్రజల కష్టాలు తీర్చడానికి తన వంతుగా ఏ పని చేయడానికి అయినా ముందుంటానని తెలిపారు ప్రజల కష్టాలు తెలిసిన వాడే నిజమైన నాయకుడని ఎవరైనా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడమే తన దేయమని వారు వ్యక్తం చేశారు.

## వైభవంగా రేణుక మాతా అభిషేకం





**నర్స్పూర్ నవభూమి :** రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతాయని పాల్వంచ మమత విజయ్ గౌడ్ దంపతులు కోరుకున్నారు. ఆది శక్తి పరాశక్తి అయినా ఎల్లమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాల నిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారం మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 40 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాల్వంచ మమత విజయ్ గౌడ్ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ప్రసన్న చారి శర్మ వేద మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో ఎస్సై మహమ్మద్ గౌస్, డా రమేష్, ఏ పి ఓ మహిపాల్ రెడ్డి, మండల గౌడ సంఘం అధ్యక్షులు వెంకట్ గౌడ్ ( గజినీ ) బ్యాంక్ సిబ్బంది రమేష్, బ్రహ్మేశ్వర్ రావు, ప్రభాకర్,రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్,సంజీవ్ రావు,శ్రీనివాస్ గౌడ్, రాజగౌడ్, రాజిరెడ్డి, దుర్గపతి,అనిల్, దుర్గ ప్రసాద్ గౌడ్ ,యాదగౌడ్, సత్య నారాయణ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో డఫ్వోడిల్స్ ప్రైవేటు పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**వీపనగండ్ల అక్టోబర్ 2 నవభూమి :** వీపనగండ్ల మండల కేంద్రంలో డఫ్ఫిల్స్ ప్రైవేట్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు విద్యార్థుల ఘనంగా నిర్వహించుకున్నారు. అక్టోబర్ రెండో తేదీ నుండి తెలంగాణ ప్రభుత్వం దసరా సెలవులు ఇవ్వడంతో పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల చేత బతుకమ్మ సంబరాలు చేయించారు. సాంప్రదాయ బద్ధంగా వివిధ రకాల పూల తో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ప్రిన్సిపాల్ బత్తుల రాముడు, ఉపాధ్యాయురాలు లక్ష్మి, రాజేశ్వరి, మాసుంబి మౌనిక, అస్వతి, శోభారాణి, శారద, భాస్కర్, అన్వర్ తదితర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.







## మండల కేంద్రంలో జిల్లా పరిషత్ మండల పరిషత్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**వీపనగండ్ల అక్టోబర్ 2 నవభూమి :** వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ మండల పరిషత్ ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థుల ఘనంగా నిర్వహించుకున్నారు. అక్టోబర్ రెండో తేదీ నుండి తెలంగాణ ప్రభుత్వం దసరా సెలవులు ఇవ్వడంతో పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల లొ కలిసి బతుకమ్మ సంబరాలు చేయించారు. బతుకమ్మ సంబరాలు సాంప్రదాయ బద్ధంగా వివిధ రకాల పూల తో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భాను ప్రకాష్, మంజుల దేవి, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం సాయి శైలత, ఉపాధ్యాయులు ఆనంద్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కవిత, శ్రీనివాసులు, కృష్ణ, రాజ్య స్వప్న, సిఆర్పి వెంకటేష్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ,తదితరులు, పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య



**కౌడిపల్లి (నవ భూమి) :** మండలంలోని పాంపల్లి గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని యువకుడు మృతి గాదే నరసింహులు (32) మృతుని కి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు బంధువుల ఫిర్యాదు మేరకు కౌడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రాధాన్యతకల్గిన రంగాలకు బ్యాంక్ రుణాలు

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

**జనగామ (నవభూమి ప్రతినిధి) అక్టోబర్ :** (1)బీప్రాధాన్యత కల్గిన రంగాలకు బ్యాంక్ రు ణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.మంగళవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫ రెన్స్ హాల్లో అదనపుకలెక్టర్(స్థానికసంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ అధ్య క్షతన రుణాల మంజూరు రెన్యూవల్, తది తర అంశాలపై బ్యాంకర్లతో జిల్లాస్థాయిసమ న్వయసమావేశాన్నినిర్వహించారు.ఈసంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రుణమాఫీ జరిగిన రైతులకు తిరిగిరుణాలుఅందేలాసత్వర చర్యలుతీసుకోవాలని సూచించారు. రుణ లక్ష్యసాధనలోబ్యాంకర్లు,అధికారులున్వయంతోకృషిచేయాలన్నారు.రైతువేదిక లో ప్రతినెల సమావేశాలు నిర్వహించి, రుణ ప్రగతిసాధించేందుకు మండల వ్యవసాయఅధికారులుకృషిచేయాలన్నారు.మహిళా స్వయంసహాయకసం ఘాలకుఇచ్చేరుణాలు, మహిళాశక్తి రుణలక్ష్యసాధన 120 శాతంగా ఉండాలనిసూచించారు.ఈసమన్వయ సమావేశంలో డీఆర్డీఓ వసంత, ఆర్బీఐ ఏజీఎం శ్రావ్య, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, ఎల్డిఎం శ్రీధర్,డీఏఓరామారావు నాయక్, ఇతరబ్యాంకుఅధికారులు,జిల్లాఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం





**కాటారం,అక్టోబర్ 1 నవభూమి ప్రతినిధి** :కాటారం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రోజున కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు అధ్యక్షతన మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.గాంధీ జయంతి వేడుకలను నిర్వహించుట,మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం గురించి,స్వచ్ఛత హి సేవా కార్య క్రమాలు ముగింపు సంధర్భంగా గ్రామ సభలు నిర్వహణ,గ్రామాలలో బతుకమ్మ ఏర్పాట్ల పైన,దసరా ( విజయదశమి) పండుగ ఉత్సవాల గురించి గ్రామ కార్యదర్శులకు సమీక్ష సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో కాటా రం ఎంపిడిఓ అడ్డూరి బాబు,ఏపిఓ,మండల పంచాయతీ అధికారి వీరస్వామి, గ్రామ పంచాయతీ ల కార్యదర్శులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి లడ్డు పవిత్రను దెబ్బతీసినటువంటి వారిని కఠినంగా శిక్షించాలి

**రామకృష్ణాపూర్ అక్టోబర్ 01 నవభూమి :** తిరుమల తిరుపతి లడ్డు పవిత్రను దెబ్బతీసినటువంటి వారిని కఠినంగా శిక్షించాలని మంగళవారం హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ తిరుమల లడ్డును కల్తీ చేయడం తీవ్రమైన దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. గడిచిన ఐదేళ్ల ప్రభుత్వంలో ఎన్నో అక్రమాలు జరిగాయని చెప్పడానికి కూడా వీలు లేనటువంటి పదార్థాలు పంది కొవ్వు, చేప నూనె, గో కొవ్వు పదార్థాలు కలిపి ఒక పథకం ప్రకారం కల్తీ చేయడం జరిగిందని అన్నారు. తిరుమలలోని అన్యమత ఉద్యోగస్తుల వల్లే ఈ యొక్క కల్తీ వారికి సాధ్యమైందని, తిరుమలలో అన్యమత దివాసులను వెంటనే తొలగించాలని కూడా పురోహిత సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు. దేవాదాయ శాఖను రెండు రాష్ట్రాలలో తొలగించాలని అన్నారు. స్వామీజీలతో పీఠాధిపతులతో ఆధ్యాత్మికవేత్తలతో కూడిన ధార్మిక పరిషత్ ను ఏర్పాటు చేయాలని వివిధ దేవాలయంలో ఉన్నటువంటి వాణిజ్య సముదాయాలను హిందువులకే కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు అంబా ప్రసాద్,రాజేంద్ర ప్రసాద్, పురుషోత్తం, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి వేముల రమేశ్, వేముల హరిప్రసాద్, వేముల అశోక్,వైద్య శ్రీనివాస్ ,పెద్దపెల్లి పుల్లయ్య ,మర్రి స్వామి, కటకం నాగరాజు,వారాల నరేష్ ,ఉరుసు నరసయ్య,ప్రీతం శేఖర్,వేముల స్వాతి, గాజంగిమౌనిక,గంగుల స్వరూప,పాల్గొన్నారు.



# అక్షర స్కూల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు..

### భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చిన విద్యార్థులు..

### ఆటపాటలతో అలరించిన చిన్నారులు..




**బయ్యారం అక్టోబర్ 1 నవ భూమి :** యావత్తు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఆడబిడ్డ ఎంతో భక్తిశ్రద్ధలతో మొదటి రోజు నుండి ఆఖరి రోజు వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే బతుకమ్మ,నేటితో ప్రారంభం కావడంతో రాష్ట్రమంతా వివిధ పాఠశాలలో బతుకమ్మ వేడుకల సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి, అలాంటి వేడుకలే బయ్యారం మండలం పరిధిలోని గంధంపల్లి అక్షర స్కూల్లో జరిగాయి. కరస్పాండెంట్ బోడ రమేష్ ఆధ్వర్యంలో పాఠశాల మొత్తాన్ని పూలవనంగా మార్చి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసి చిన్నారులతో బతుకమ్మ సంబరాలు జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ అనేది మన ఇంటి పండుగ మన పండుగను మనం జరుపుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమే అని వారన్నారు నాటి నిజాం పోలీసులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసిన వీర మహిళలు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ ఆత్మగౌరవ పతాకాన్ని నిలబెట్టడంలో బతుకమ్మ కీలకపాత్ర పోషించిందని వారి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# నేటి మహాత్మగాంధీ విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయండి

### కాటారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్



**కాటారం,అక్టోబర్ 1 నవభూమి ప్రతినిధి :** కాటారం మండల కేంద్రం లోని గారెపల్లి లో నేషనల్ హైవే పై ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మగాంధీ విగ్రహాన్ని గాంధీ జయంతి సందర్భంగా బుధవారం రోజు ఉదయం 9 గంటలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ జరుపబడును.కావున కాటారం మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు,మండలం లోని అన్ని పార్టీల నాయకులు,అధికారులు,గ్రామ ప్రజలు అందరూ ఇట్టి కార్య క్రమానికి హాజరై గాంధీజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయ వంతం చేయగలరని కాటారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేసాడు.కులాలకు, మతాలకు,పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.మహాత్మగాంధీ జయంతి రోజున గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడం చాల సంతోషంగా ఉందని కాటారం మండల ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# క్షేత్రస్థాయిలో సందర్శించాలి

**కరీంనగర్-నవభూమి :** అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని రాష్ట్ర మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమం, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క ఆదేశించారు. సోమవారం కరీంనగర్ జిల్లా పర్యటనకు వచ్చిన ఆమె మానకొండూర్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో పోషణ్ జాతరను ప్రారంభించారు. అనంతరం కరీంనగర్‌లోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో మరో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.

### ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం

# అహర్నిశలు కృషి చేస్తుంది

◆ రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి








**ఆసిఫాబాద్ నవ భూమి న్యూస్ :** ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పురపాలక శాఖ కార్యదర్శి దాన కిషోర్, పౌరసరఫరాల కమిషనర్ డి.ఎస్. చౌహన్, విద్యుత్ నిర్వహణ కార్యదర్శి అరవింద్ కుమార్, ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, పంచాయతీరాజ్, మున్సిపల్, పౌరసరఫరాల శాఖల అధికారులతో తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే, ఉడా ఏర్పాటు, అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన, 2 పడక గదుల ఇండ్ల కేటాయింపు, భారీ వర్షాల వలన దెబ్బతిన్న ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులు, చెరువుల మరమ్మత్తు పనులు, ఖరీఫ్ వరి దాన్ని కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అధికార యంత్రాంగం సమన్వయంతో అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో కృషిచేసి అర్హత గల లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నియోజకవర్గానికి రెండు గ్రామాల చొప్పున తెలంగాణ డిజిటల్ ఫ్యామిలీ కార్డుల సర్వేకు పైలెట్ ప్రాజెక్టుగా రెండు గ్రామాలను ఎంపిక చేసి సర్వే చేసేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, సర్వేలో ఎలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం చేపట్టిన ఎల్. ఆర్. ఎస్. పథకం క్రింద జిల్లాలో 7 వేల 698 మున్సిపాలిటీ, ఇరిగేషన్ అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సర్వే నిర్వహించడం జరుగుతుందని, త్వరలో ప్రక్రియ పూర్తి చేసి ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వరి ధాన్యం కొరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని, సన్న వడ్లకు ప్రభుత్వం క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ప్రకటించినందున, సన్న రకం వడ్లు, దొడ్డు రకం వడ్లు కొనుగోలు కొరకు వేరువేరు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను అధికారుల సమన్వయంతో జిల్లాలో పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్లు భుజంగరావు, అంజయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ వినోద్ కుమార్, జన్మదిన శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

◆ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**ఆసిఫాబాద్ నవ భూమి న్యూస్ :** పాఠశాల గోడ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలంలోని ఎస్. పి. ఎం. ఆవరణలో గల ప్రభుత్వ ప్రాథమిక బాలికల పాఠశాలలోని ఒక గది కూడా కూలినందున సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి ఆకస్మికంగా సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కూలిపోయిన కూడా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్, సెక్టర్ అధికారి అబిద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

